**ః “ శ్రీమద్భగవద్గీత ” – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 03.12.2020 ః**

**01.** పల్లవి : అరయ శ్రావణ బహుళాష్టమి చంద్రోదయాన ।
సిరులతో నుదయించే శ్రీకృష్ణుడిదివో ॥ ॥ అరయ ॥

**02.** చరణం : వసుదేవుని పాలిటి వర తపోధనము ।
యెసగి దేవకీదేవి యెదపైసొమ్ము ।
సుసరాన గొల్లెతల సొంపు మంగళ సూత్రము ।
శిశువై ఉదయించే శ్రీకృష్ణుడిదివో ॥ ॥ అరయ ॥

**03.** చరణం : నందగోపుడు గన్న నమ్మిన నిధానము ।
పొందగు యశోదకు పూజ దైవము ।
మందల యావులకును మంచి వజ్ర పంజరము ।
చెంది యుదయించినాడు శ్రీకృష్ణుడిదివో ॥ ॥ అరయ ॥

**04.** చరణం : సేవసేసే దాసుల చేతిలోని మాణికము ।
శ్రీ వేంకటాద్రి నేచిన బ్రహ్మము ।
వోవరి నలమేల్మంగ నురముపై బెట్టుకొని ।
చెవదేర నుదయించె శ్రీకృష్ణుడిదివో ॥ ॥ అరయ ॥

\- - -